విద్యార్థి అధ్యాయన ప్రాజెక్ట్ 2022-2023
కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ తెలంగాణ రాష్ట్రం
ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సాపూర్ మెదక్

జిజ్ఞాస
విభాగం : తెలుగు
ప్రాథమిక అంశం : కవులు కవిత్వం ఎందుకు రాస్తారు?
ప్రధానాచార్యులు: డా. పి. దామోదర్ సార్ గారు
పర్యవేక్షకురాలు: n. స్రవంతి

| | |
|---|---|
| కమ్మరి సరస్వతి | bsc MPC 3Rd year |
| గుర్రాల రవితేజ | bsc Bzc 2nd year |
| కమ్మరి గౌతమి | bsc Bzc 2nd year |
| కుమ్మరి వైష్ణవి | bsc Bzc 2nd year |
| దుడి మౌనిక | bsc Bzc 2nd year |
| షేక్ షాదుల్లా | bsc Bzc 2nd year |




కవి :- రవి గాంచని చోట కవి గాంచును అని తెలుగులో ఒక నానుడి ఉంది.
అంటే ప్రపంచం లో జరిగే అనేక మార్పులు, నేరాలు ,ఘోరాలు, అన్యాయాలు సూర్యుడైన చూడక పోవచ్చేమో కానీ కవి కంటి నుండి ఎ సంఘటన , ఎ వస్తువూ తపించుకోలేవని భావం.
కవి అన్నిటిని కవిత్వకరించి వెలుగు లోకి తీసుకువచ్చి సమాజ హితానికి దోహదకారి అవుతాడు.
స్వీయ అనుభవాన్ని అర్థం చేసుకునేందుకు చేసే ప్రయత్నమే కవిత్వం. ఇటు వంటి అనుభవం మరొక విధంగా అభివ్యక్తం కాదు. అనుభవం నుండే కవిత్వం పుడుతుంది. మంచి కవిత్వంలో ఒక విధమైన కాంతి నిండి ఉంటుందని

తన కవిత్వం ధ్వారా వెలుగు ప్రసాదించి దానిని మన దృష్టిలోకి తీసుకువస్తాడు. కవి కొత్తపల్లి సత్య శ్రీమన్నారాయణ గారి కవిత్వంలోని ఒక కవిత
కుంకుడు పులుసు పడి ఏడ్చి
పసిపాపల ఎర్ర జీరల నేత్రాలో
తల్లి పిండిన చనుభలు
చిమ్మినా వేకువ శాంత పరిచిన
అడవిపై అందమైన పిట్టలు ఎగురుతయి.

మహా కవులు : కవులలో గొప్పవారిని మహా కవులుగా గౌరవిస్తారు. తెలుగు సాహిత్యంలో గురజాడ అప్పారావు, శ్రీరంగం శ్రీనివాసరావు గారికి మహా కవి గౌరవం లభించింది.
గురజాడ అప్పారావు గారు రచించిన కన్యాశుల్కం నాటకానికి ప్రత్యేకమైన స్థానం లభించింది.
శ్రీ శ్రీ అనగానే మహాప్రస్థానం కవితా సంపుటి గుర్తుకు వస్తుంది.
శ్రీ శ్రీ రచించిన సంచలన కవితా సంకలనం మహా ప్రస్థానం, ఇది వెలుబడిన తరువాత తెలుగు సాహిత్యపు ప్రస్థానానికే ఓ దిక్సూచిలా వెలుగొందినది, ఆధునిక తెలుగు సాహిత్యాన్ని 'మహా ప్రస్థానానికి ముందు, మహా ప్రస్థానానికి తరువాత' అని విభజించవచ్చు అని చెప్పడం ఏ మాత్రం అతిశయోక్తి కాదు.
పదండి, ముందుకు! పదండి తోసుకు!
పోదాంపోదాం పైపైకి!
మరో ప్రపంచం,
మరో ప్రపంచం,
మరో ప్రపంచం పిలిచింది!
పదండి ముందుకు!
పదండి తోసుకు
పోదాం,పోదాం పైపైకి.!
కదం తొక్కుతూ
పదం పాడుతూ
హృదయాంతరళం గర్జిస్తూ
పదండి పోదాం,
వినబడలేదా
మరోప్రపంచపు జలపాతం?

కవిత్వంలో వచ్చిన మార్పులు :

వివిధ కాలంలో చేపట్టిన ప్రక్రియలు, పలురకాల భావజాలం ఆధారంగా తెలుగులో కవులను పలు విభాగలుగా చెప్పుకుంటారు.
వాటిలో కొన్ని…
జంట కవులు.
శతక కవులు.
శివ కవులు.
రామాయణ కవులు.
ప్రబంధ కవులు.
పద కవులు.
జాతీయోధ్యమ కవులు.

కవిత్వం వలన లాభం ఉపయోగం :

ఆధునిక కాలంలో మనం జాషువాను అతని రచనలను పరిశీలిస్తే తన జీవితంలో అనుభవించిన సంఘటనలను తన రచనల ధ్వారా బహిర్గతం చేసి సమాజంలోని లోపాలని ఎత్తి చూపే ప్రయత్నం చేసాడు. జాషువా రాసిన పద్యాలను చూస్తే ఎప్పుడూ నిత్య నూతనంగా ఇప్పటి కాలానికి అన్వయించుకునే విధంగా ఉంటాయి..

ఉదా : - వానీ రెక్క లకష్టంబు లేని నాడు
 సస్యరామ పండి పులకింప సంశయించు
వాడు చెమట లోడ్చి  ప్రపంచమునకు
 భోజనం పెట్టు వాడికి భుక్తి  లేదు
 అని అప్పుడు ఆయన దళితుల గురించి చెప్పాడు.కాని ఇప్పుడు మనం రైతులను గురించి ఈ పద్యాన్ని అన్వచుకోవచ్చు.
విగ్రహాలకు పెళ్ళిళ్ళు చేయడానికి వందల వేల రూపాయలు ఖర్చు చేస్తూ ఉంటాము కానీ ఆకలితో అలమటించే పేదల ఫకీరుల కంచములో ఎంగిలిచేయికి ఉన్న మెతుకులు కూడా ఉదల్చరు ఈ భారత జనాలు 33 కోట్ల మంది ఉన్న.ఈ దేశమున అభాగ్యుల తలరాత ఎప్పుడు మారునో. అని జాషువా గారు  వివరించడం జరిగింది.

అనేక కవితలు పాఠకులను ఉర్రూతలూగిస్తుంది
కవులు తాము ఎధురుకున్నా  అనుభవాలను  అక్షర రూపం కలిగించి  పాఠకుల హృదయాలను కదిలిస్తూ ఉంటారు.
చివరగా
 రాజుమరణించేనొకతారరాలిపోయే
కవియు మరణించే నొక తార గగనమెక్కె
రాజు జీవించే రాతి విగ్రహములందు
సుకవి జీవించే ప్రజల నాలుక యందు

రాజుకి కవికి మధ్య తేడాను జాషువా కవి గారు ఎంతో రమణీయంగా వర్ణించారు.
వర్తమాన కవి :మంగలి అంజయ్య
 బిరుదులు : కవిచంద్ర, ఉపాధ్యాయ రత్న , మధుర కవి చంద్ర.
పుస్తకం పేరు : అక్షరజ్ఞానామృతాలు
 ఈ కవిని కలవడం ద్వారా కవిత్వం యొక్క ప్రాధాన్యతను మరియు కవుల యొక్క ప్రాముఖ్యత ను తెల్సుకోవడం జరిగింది.

ముగింపు :   ఈ అధ్యాయం ద్వారా కవులు రాసే రచన విధానాన్ని, వారి ఆలోచన శైలిని మరియు కవిత్వంలో సృజనాత్మకతని  తెలుసుకోవడం జరిగింది.

ధన్యవాదములు.